06ATP27_06ATP27.qxd 01-08-2023 PM 11:04 Page 1



## జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం..

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి - నాలుగు సంవత్సరాలలో సాగునీటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు - వైసీపీ ప్రభుత్వం అర్భాటమే తప్ప ఆచరణ శూన్యం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవతసం కావస్తున్న నాలుగు సంవత్సరాలలో సాగునీటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండెమల తిప్పేస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే ప్రాజెక్టులను సందర్శిస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు నేలకు జలహారంకార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గత నాలుగున్నర సంవత్సరంలో రైతులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నట్టేట ముంచారన్నారు. నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువలు కూడా చాలా చిన్నగా ఉన్నాయని ఆ కాలువలను వెడల్పు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బైపాస్ కెనాల్ పనులు పూర్తి చేయడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకురావడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గత నాలుగున్నర సంవత్సరాల అభివృద్ధిశూన్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో హంద్రీనీవా కాలువ పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని మండి పడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎండగట్టడానికే ప్రజలలో అవగాహన తీసుకురావడానికి తెలుగు తల్లి జలహారం పెన్నా నుంచి వంశధార వకు ఆగస్టు నెల పదవ తారీఖు వరకు రాష్ట్రంలో తైతులతో కలవడం జరుగుతుందన్నారు. 3వ తేది రెండు గంటలకు గొల్లపల్లి రిజర్వాయర్ దగ్గరకు నియోజకవర్గంలోని ఉన్నటువంటి రైతులు ముఖాముఖి కార్యక్రమంకు పాల్గొని చంద్రబాబుతో రైతుల సమస్యలను చెప్పుకోవాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యం అని పిలుపునిచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రమంతా సమస్య శ్యామలం అవుతుందని మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు మనోహర్, లక్ష్మినారాయణ, మద్దనకుంటప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షులు భక్తర్, జిలా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, బిసి సెల్ నాయకుడు రవి, ఐటిడిపి తాలూకా అధ్యక్షుడు కాంతరాజు, బిసి సెల్ నాయకుడు సోము తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గాయపడిన మహిళ మృతి



మృతిచెందిన మంజుల



అనాధలైన చిన్నారులు

**బత్తలపల్లి, ఆగష్టు 1 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు మృతురాలి బంధువులు తెలిపారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసమున్న నాగార్జున, మంజుల (30)లు దంపతులు. వీరు బేల్దారి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. శనివారం మంజుల మేనత్తమృతిచెందినట్లు సమాచారం రావడంతో తనకల్లు మండలం సిఆర్‌పురంకు ద్విచక్రవాహనంలో వెళుతున్నారు. ద్విచక్రవాహనం మండలంలోని గుమ్మళ్లకుంట వద్దకు చేరగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనగా భార్యాభర్తలు ఇరువురు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. వీరిని స్థానికులు ఆర్డీటి ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. అక్కడి నుండి కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంజుల మంగళవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. భర్త నాగార్జున కర్నూలులోనే చికిత్స పొందుతున్నారు. మృతురాలికి విష్ణుప్రియ(7), హరిప్రియ(5), మధుప్రియ(3)లు వున్నారు. తల్లి మృతితో వారు అనాధలైనట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన మున్సిపల్ కార్మికులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాలూకా సిపిఐ అధ్యక్షురాలు పవిత్ర

**మడకశిర టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలో సిఐటి యు రాష్ట్ర పిలుపు మేరకు మంగళ వారం మున్సిపల్ కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయా నికి గేటువేసి కార్మి కులు ముట్టడి కార్యామాన్ని చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఐ తాలూకా ఇన్‌చార్జ్ పవిత్ర మద్దతు పలికారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి రామాంజినేయులు తాలూకా సిపిఐ ఇన్‌చార్జ్ పవిత్ర మాట్లాడుతూ.. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జగన్ ప్రభుత్వం ఇచ్చినహామీలను నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమాని కి సిపిఎం నాయకుడు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలను వెలిగించండి

**అగళి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండలంలో పదుల సంఖ్యలో గ్రామాల్లో వెలగని వీధి దీపాలు ఉన్నాయని వాటిని మరమ్మత్తులు చేయించడమో, లేక వాటి స్థానంలో కొత్తవాటిని అమర్చడమో చేయకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బ్రాహ్మణపల్లి మెయిన్ రూట్‌లోనే వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎక్కువ గ్రామాల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో గృహస్తులు ఇళ్ల నుంచి రాత్రి వేళల్లో బయటికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. చీకటి కారణంతోపాటు చదురు మొదురు వర్షాలు పడటం కారణంగా బయటికి కాలు పెట్టాలంటే వీధి దీపాలు లేక పోవడంతో సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు. వీటితోపాటు వెలగని దీపాల మూలంగా గ్రామాల్లో, వీధుల్లో అంధకారం నెలకొంది. నెలల కొద్ది చెడిపోయిన వీధి దీపాలను మరమ్మత్తు చేయించకపోవడంతో రాత్రి వేళల్లో వృద్ధులు, మహిళలు, సామాన్యులు బయటికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు లేక పోవడం, చీడ పురుగుల బెడద కారణంగా బయటికి రాలేమని మండలంలో చెడిపోయిన వీధి దీపాలను సత్వరమే మరమ్మత్తు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 80 లీటర్ల నాటుసారా స్వాధీనం

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** గుత్తి సెబ్ పరిధిలో మంగళవారం దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి నాటుసారాతో పాటు బైకు స్వాధీనం చేసుకున్నామని సెబ్ సిఐ వరలక్ష్మి తెలిపారు. కదిరిపల్లి గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి నుండి 80 లీటర్ల మేర నాటుసారా స్వాధీనం చేసుకుని అతని వద్ద నుండి బైకు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితున్ని కోర్టుకు హాజరుపరిచినట్లు ఆమె వివరించారు.

## మండల పరిషత్ కార్యాలయం ముందు టీడీపీ ధర్నా..!

- సమావేశానికి పిలిచి దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం
- విచారణ లేకుండా గంపగుత్తగా ఓట్లు తొలగించమన్న ఈఆర్ఓ



సీఐ వి.హరినాథ్‌తో వాగ్వాదం చేస్తున్న టీడీపీ నాయకులు



ఆందోళనకారులతో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి కె.భాస్కర్‌రెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాజకీయ పార్టీల సమావేశం అర్థాంతరంగా వాయిదా పడిన వెంటనే బయటకు వచ్చిన టీడీపీ నాయకులు సమావేశం జరిగిన మండల పరిషత్ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమావేశానికి పిలిచి వైసీపీ నాయకులతో తమపై దాడులు చేయిస్తున్నారని మా ప్రశ్నలకు ఈఆర్ఓ వచ్చి సమాధానం చెప్పేంతవరకు కదిలేది లేదని భీష్మించారు. ఈక్రమంలోనే వారిని అడ్డుకునే ప్రయత్నం చేసిన సీఐ వి.హరినాథ్, పోలీసు సిబ్బందితో నాయకులు వాగ్వాదానికి దిగారు. మండల ఏఈఆర్ఓ ఈరమ్మ వచ్చి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా నాయకులు ససేమిరా అనడంతో ఈఓఆర్ భాస్కర్‌రెడ్డి వచ్చి వారితో చర్చించారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినమాట వాస్తవమని ప్రకటించారు. తొలగించమని ఇచ్చిన జాబితా బయటకు ఎలా వచ్చిందని నాయకులు ఈఆర్ఓను ప్రశ్నించగా విచారణ జరుపుతామన్నారు. ఎవరి ఓట్లను నిబంధనలు విరుద్ధంగా తొలగించమని క్లైములు తీసుకొని నోటీసులు ఇచ్చిన తరువాతే నిర్ణయం ఉంటుందని సర్దిచెప్పగా వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వి.సుంకరత్నమ్మ, దేవినేని పురుషోత్తం, మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేష్, నూతేటి వెంకటేశులు, నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, చాబాల ఎర్రిస్వామి, సీతారాములు, నాగేంద్ర, దేవేంద్ర, మారెయ్య, పి.రాజేష్, యం.రామాంజినేయులు, యం.ప్రసాద్, సన్న, శంకర సుదర్శన్, భరత్, రామకృష్ణ, ఖలంధర్, సుధాకర్, ప్రసాద్, లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను కాపాడుకోవడానికే ఎమ్మెల్యే కేశవ్ పాకులాట..!

- డబుల్, త్రిపుల్, చనిపోయిన, పెళ్లైపోయిన, వలస ఓట్లను తొలగించరాదా?- విలేఖరుల సమావేశంలో దొంగఓట్ల వివరాలు బయటపెట్టిన వైసీపీ నాయకులు



విలేఖరుల సమావేశంలో ఓటర్ల జాబితాలో దొంగోట్లు ఉన్నాయని చూపుతున్న వైసీపీ నాయకులు

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో దొంగ ఓట్లను కాపాడుకోవడానికి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాకులాడుతున్నారని వైసీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు తదితరులు మాట్లాడారు. వివిధ గ్రామాల ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉన్నాయంటూ జాబితాలను ప్రదర్శించారు. ఒకే వ్యక్తికి వేరు వేరుచోట్ల రెండు, మూడు ఓట్లు నమోదు అయి ఉన్నాయని వీటితోపాటు చనిపోయిన, పెళ్లై ఇతర ఊళ్లకు వెళ్లిపోయి ఇక్కడ, అక్కడ ఓటు ఉన్న, శాశ్వితంగా వలస వెళ్లిపోయిన వారి ఓట్లను పరిశీలించి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేశారన్నారు. అయితే ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇలాంటి ఓట్లు తొలగించకుండా అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు ఆయన దొంగ ఓట్లతోనే గెలుపొందుతూ వస్తున్నారని వాటిని ఇప్పుడు తొలగిస్తే తాను గెలువలేనని తెలిసే తన అనుచరులను రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారన్నారు. ఇప్పటివరకు కేవలం అభ్యంతరాలు మాత్రమే ఉన్నాయని ఎక్కడా ఎవరి ఓటునూ అధికారులు తొలగించలేదన్నారు. అయితే ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు మాత్రం 7,500 ఓట్లు తొలగించినట్లు పెద్దఎత్తున ప్రచారం చేసుకొంటున్నారని ఇది ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. ఉరవకొండ పట్టణంతోపాటు షేక్షానుపల్లి, లత్తవరం, మోపిడి, ఆమిద్యాల, రేణిమాకుపల్లి, కొట్టాలపల్లి గ్రామాల్లో ఉన్న ఓటర్లు ఉరవకొండలో కూడా ఓటు కలిగి ఉన్నారన్నారు. ఇలాంటి వాటిపైనే మాజీ ఎమ్మెల్యే అభ్యంతరం తెలిపగా ఈ ఓట్లన్నీ తొలగించకూడదని ఎమ్మెల్యే పోరాటం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏనాడు నియోజకవర్గ సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే దొంగ ఓట్లు తొలగిస్తుంటే ఉలిక్కిపడి ఆగమేఘాలపై వాటిని కాపాడుకునేందుకు అధికారులను భయపెట్టడమే కాకుండా తానేదో పెద్ద ప్రజాస్వామ్యవాది అన్నట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీకు చెందిన వారి ఓట్లు ఎవరివైనా డబుల్ ఎంట్రీలు ఉంటే స్వచ్ఛంధంగా అభ్యంతరం తెలిపి తొలగించమని అధికారులను కోరవచ్చన్నారు. అంతేగాని అధికారులను భయపెట్టి పబ్బం గడుపుకునే కుట్రలు, కుతంత్రాలకు కాలం చెల్లిందని ఆయన తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, అంగదాల అంజి, జోగి భీమన్న, వేమన్న, హనుమంతు, వెంకటేశులు పాల్గొన్నారు.

## నాగలమడక బద్రీనాథ్ శర్మ స్వామికి సన్మానం



బద్రినాథ్ శర్మ స్వామిని సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన నాగలమడక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం అర్చకుడు బద్రీనాథ్‌శర్మ స్వామిని మంగళవారం జెడిఎస్ పార్టీ యువ నాయకుడు నల్లాని సురేంద్ర, లోకేష్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జులై 22, 23, 24 తేదీలలో వారణాసిలో జరిగిన ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ ఎక్స్ పో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి దాదాపు ప్రపంచంలోని 36 దేశాల నుంచి అనేక మంది హిందూ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. కర్ణాటక తుంకూరు జిల్లాల నుంచి బ్రదీనాథ్‌శర్మకు ఒక్కరికే ఆహ్వానం రావడం గర్వించ దగ్గ విషయం అన్నారు. అదే విధంగా స్వామి మాట్లాడుతూ.. ఇటువంటి బృహత్ సమావేశంలో పాల్గొనడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ప్రపంచంలోని హిందూ దేవాలయాల నుంచి అనేక మంది హిందూ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. దేవాలయాల మేనేజ్‌మెంట్, ఆర్థిక పాలన, భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి, తదితర విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశం భారతదేశంలోనే ప్రప్రథమంగా జరిగినట్లు తెలియజేశారు.

## పంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్లతో నీటి సరఫరా

- ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి



నీటి సరఫరా ట్యాంకులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడి పక్షం రోజులకు ఒకసారి కూడా కుళాయిలకు నీటి సరఫరా జరుగని పరిస్థితులు ఏర్పడిన క్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ట్యాంకర్లతో నీటి సరఫరాకు శ్రీకారం చుట్టింది. మంగళవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంవద్ద నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన 5 ట్యాంకర్లను సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచనల మేరకు పంచాయతీ నిధులతో ట్యాంకర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, పంచాయతీ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

- పి.సి.ప్యాపిలి వద్ద గుంతకల్లు రోడ్డులో ఘటన



తీవ్రంగా గాయపడిన అనంతపురానికి చెందిన భాస్కర్

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం పి.సి.ప్యాపిలి గ్రామ సమీపంలో గుంతకల్లు ప్రధాన రహదారిలో మంగళవారం ఉదయం ద్విచక్రవాహనం అదుపు తప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వేగం అదుపుకాకపోవడంతో వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడటంతో అతని తల, శరీర ఇతర భాగాలకు గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకొని అతన్ని ఉరవకొండ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళకరంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

## వాల్వు ధ్వంసం చేశాడని వ్యక్తిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పిర్యాదు

- రూ.50వేల నష్టం వాటిల్లిందన్న ఏఈఈ ఫమీదా



వ్యక్తి ధ్వంసం చేసిన స్లూయిస్ వాల్వు

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని కణేకల్లు క్రాస్ ఓహెచ్ఎస్ఆర్ వద్దగల నీటి సరఫరాకు చెందిన 50వేల రూపాయలు విలువచేసే స్లూయిస్ వాల్వును శ్రీ లక్ష్మినరసింహ కాలనీకు చెందిన పొట్టి ఖాజా అనే వ్యక్తి రాయివేసి ధ్వంసం చేశారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఫమీదా మంగళవారం సాయంత్రం ఉరవకొండ పోలీస్ స్టేషన్‌లో రాతమూలకంగా పిర్యాదు చేశారు. వాల్వు ధ్వంసం చేయడంతో ఆ ప్రాంతానికి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. వాల్వును ధ్వంసం చేయడం చట్టరిత్యా నేరం కాబట్టి అతనిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో కోరారు.

## ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్

- ఆరోగ్యశ్రీ పోర్టల్‌లో వివరాలు అప్లోడ్ చేయకపోవడంపై అసహనం



వైద్యులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ మేకల క్రిష్ణవేణి

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని మంగళవారం డీసీహెచ్ఎస్ మేకల క్రిష్ణవేణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో ఇంచార్జ్ వైద్యాధి కారి డాక్టర్ ఎల్లోజీ లేకపోవడంపై ఆరా తీయగా సెలవుపెట్టారని ఇతర వైద్యులు ఆమెకు తెలిపారు. దీంతో డీసీహెచ్ఎస్ ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్ అర్జున్, ఇతర వైద్యులతో సమావేశమై కాన్పుల వివరాలు ఆరోగ్యశ్రీ పోర్టల్ లో అప్లోడ్ చేయకపోవడంపై ప్రశ్నించారు. జిల్లాలోని ఇతర ఆసుపత్రుల్లో ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా జరుగుతోందని ఇక్కడ మాత్రం సరిగ్గా జరుగడంలేదని ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని అసహనం వ్యక్తం చేశారు. దీంతో వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి చెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ గత 3 నెలలు నుండి ఉన్నఫలంగా విధులకు రావడంతో లేదని దీంతోనే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని డీసీహెచ్ఎస్‌కు వివరించారు. ఈక్రమంలోనే ఓపీ, ల్యాబ్, అత్యవసర వైద్య విభాగం, వార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పొగాకు వాడకంవల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించండి


-సిబ్బందికి సూచించిన జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి



రాకెట్ల పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పొగాకు వాడకంవల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల గూర్చి ప్రజలకు వివరించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణ స్వామి సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం డాక్టర్ వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం జరుగగా ఆయన పరిశీలించి పీహెచ్‌సీలో రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ పొగాకు రహిత సమాజం కోస ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తులను వినియోగించమని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పీహెచ్‌సీకు ప్రతి వారం పంటి వైద్యులు వస్తున్నారని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, సర్వలత, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ మరమ్మతు పనులు చేపట్టాలి



జెఇకి వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**గుంతకల్లు టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ మరమ్మతు పనులు చేపట్టాలని ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం జెఇ వాసుదేవ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం భారతీయ జనతాపార్టీ ఒబిసి మోర్చా సోషియల్ మీడియా జిల్లా కన్వీనర్ వడ్డే రమేష్ మాట్లాడుతూ గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కింద దాదాపు 15 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు వుందన్నారు. ఆయకట్టు రైతులు ప్రధానంగా మెరప, పత్తి, వరి, తదితర పంటలు సాగుచేసుకుంటారని తెలిపారు. కాలువ పొడవునా కంపచెట్లతో పాటు పూడికపేరుకపోవడంతో నీరు సక్రమంగా పారే పరిస్థితి లేదన్నారు. దీంతో నీరు వదిలితే రైతులకు సక్రమంగా నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. చివరిసారిగా కాలువ ఆధునీకరణ పనులు 2017లో చేపట్టారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ మరమ్మతు పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాయకులు కొలిమి రామాంజినేయులు, విశ్వనాథ్, బిల్డింగ్ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం సూర్యనారాయణ, నాయకులు సూర్యప్రభాకర్, తదితరులు వున్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కండి



రక్తదానం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నేటి సమాజంలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. రెడ్‌ప్లస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామానుజం హైస్కూల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మందికిపైగా యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు షెక్షావలి, మహబూబ్‌పీరా, రామస్వామి, వలి, ఖాజామైనుద్దిన్, జయరాం, డాక్టర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** జిల్లా స్థాయి ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల 8,9తేదీల్లో గుంతకల్లులో సమావేశాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలను పరిశీలించేందుకు, ఉద్యమించేందుకు తగు ప్రణాళిక రూపొందిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌చౌదరి, శివనాయక్, సుధాకర్‌యాదవ్, రాజు, జిలాన్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్‌స్టేషన్‌కు స్థలం కేటాయించాలి

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** గుత్తి పట్టణంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విమోచన కమిటీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తి పట్టణంతో పాటు జిల్లా సరిహద్దులోని మండలాలకు సౌకర్యవంతంగా అందరికి అందుబాటులో వుండేవిధంగా స్థానిక ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా వుందన్నారు. ఈ మేరకు తహశీల్దార్ మహబూబ్‌బాషకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, కాశీరావు, గురుశంకర్, కోటేశ్వరరావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి - టీడీపీ నేతలు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**రామగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల సునీత ఆదేశాల మేరకు.. రాయలసీమలో తేదేపా అధికారంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాప్తాడు ఎమ్మెల్యే నిధులు తెచ్చి కాలువ నిర్మాణం చేపట్టలేక అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టులను పరిశీలించడానికి రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు సమీపమున సింగన్న గుట్ట వద్ద జీడిపల్లి-పేరూరు కాలువ నిర్మాణ పనులను తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పరిశీలించడానికి గురువారం 3వ తేదిన 9 గంటలకు ఆత్మకూరు మండలానికి విచ్చేయనున్నారు. కావున రామగిరి మండలంలోని తేదేపా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, కుటుంబ సాధికార సారధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, మాజీ జడ్పిటిసి రామ్మూర్తినాయుడు, రామగిరి మండలం కన్వీనర్ సుదాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్; మాజీ ఎంపిపి పరందమయాదవ్, లింగా శ్రీధర్‌నాయుడు, అక్కులప్ప, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెడిమేడ్ షాపు దగ్గం



పూర్తి దగ్ధమైన షాపు

**ధర్మవరం, ఆగష్టు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం పిఆర్టి వీశిలో గల జి-9 మెన్స్ వేర్ షాపు సోమవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. వివరాలు ఇలా చెలిమి రంగనాథ్ అనే వ్యక్తి గత 12 సంవత్సరాలుగా రెడిమేడ్ గుడ్డ షాపుతో జీవనం కొనసాగిస్తున్నారు. తెలిసిన, తెలియన చోట, బ్యాంకుల్లో కూడా దాదాపు 30 లక్షలు వరకు అప్పు తెచ్చి తన వ్యాపారాన్ని అభివృద్ధి చుసుకుంటు ఉండేవాడు. దినసరి కృత్యంలో భాగంగా సోమవారం రాత్రి అంగడికి బీగాలు వెసుకోని ఇంటికి వెళ్లిపోయాడు. తదుపరి గంట తర్వాత పక్క షాపు వారు పోగ మంటలు చూసి రంగనాథ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. తదుపరి ఫైర్ ఇంజన్‌కు కూడా సమాచారం ఇవ్వడంతో హూటా హూటిన ఫైర్ ఇంజన్ సిబ్బంది నీటితో పూర్తిగా మంటలను ఆర్పేశారు. కాని అప్పటికే లక్షలు విలువైన దుస్తూలు పూర్తిగా బూడిద అయిపోయాయి. బాధితుడు రంగనాథ్ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ, అనుకోనా సంగటన వల్ల ఇంత నష్టం వాటిల్లిందని న్ను ప్రభుత్వమే ఆదుకోవాలని విన్నవించుకోన్నారు.

